మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

నర్సరీ పిల్లలపై లైంగిక వేధింపులు

- మహారాష్ట్ర బద్లాపూర్‌లో స్కూల్ స్వీపర్ ఘాతుకం
- తల్లిదండ్రులు, స్థానికుల్లో వెల్లువెత్తిన ఆగ్రహం
- పాఠశాల, రైల్వే స్టేషన్‌పై దాడి.. 30 రైళ్లు రద్దు

> 7

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం WEDNESDAY 21.8.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+4 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 77 ‖ వెల (Price) రూ.6.50 | విదియ

బుధవారం, సూర్యోదయం: 6-00, సూర్యాస్తమయం: 6-38. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం కృష్ణ పక్షం తిథి: విదియ సాయంత్రం 5-07 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర రాత్రి 12-34 వరకు. వర్జ్యం: ఉదయం 8-52 నుంచి ఉదయం 10-18 వరకు. రాహుకాలం: పగలు 12-19 నుంచి పగలు 1-53 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-53 నుంచి పగలు 12-44 వరకు. అమృతకాలం: సాయంత్రం 5-25 నుంచి సాయంత్రం 6-50 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

బడి పిల్లల ముందు బజారు భాష

స్థాయిని మరచి సీఎం రేవంత్ చిల్లర మాటలు.. కేసీఆర్‌పై అసభ్య వ్యాఖ్యలు

హైదరాబాద్ సోమాజిగూడలో మంగళవారం జరిగిన రాజీవ్‌గాంధీ జయంతి కార్యక్రమంలో బడిపిల్లల ముందు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలన్నందుకు కేసీఆర్ చావుకోరిన ముఖ్యమంత్రి

మళ్లీ అదే ఎత్తుగడ.. మళ్లీ అదే నోటి దురుసు.. సచివాలయం ముందు అమరవీరుల స్థూపం పక్కన... గతంలో తెలుగుతల్లి విగ్రహం ఉన్నచోట మన తెలంగాణ తల్లిని ప్రతిష్ఠించాలని తెలంగాణ సమాజం, తెలంగాణ వాదులు, బీఆర్ఎస్ ముక్తకంఠంతో డిమాండ్ చేశాయి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రతీక అయిన తెలుగుతల్లి విగ్రహం ఉన్న ప్రదేశంలో తెలంగాణ తల్లిని స్థాపించినప్పుడే తెలంగాణ అస్తిత్వభావన పరిపూర్ణమవుతుందని విజ్ఞప్తి చేస్తూవచ్చాయి. దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ పేరుమీద రాష్ట్రంలో ఇప్పటికే అనేక ప్రతీకలు ఉన్నందున ప్రత్యేకంగా అక్కడే ఆయన విగ్రహం పెట్టాల్సిన అవసరం లేదన్నది తెలంగాణ వాదుల భావన. వాస్తవం ఇది కాగా, దీనిపైనా రేవంత్ వక్రభాష్యం మొదలుపెట్టారు. తెలుగుతల్లి విగ్రహం ఉన్న ప్రదేశంలో కేసీఆర్ విగ్రహం పెట్టాలని కేటీఆర్ ఆలోచిస్తున్నారంటూ ఊహాకల్పన చేశారు. తన మెదడుకు తోచిందే నిజమని భావించి కేసీఆర్‌పై నోరుపారేసుకున్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బడిపిల్లలు ఉన్నారన్న విషయం మరిచి చెప్పలేని, రాయలేని భాషలో కేసీఆర్‌ను, కేటీఆర్‌ను తిట్టిపోశారు. > 6

సచివాలయంలో తెలంగాణ తల్లి

- సీఎం రేవంత్‌రెడ్డి హడావుడి ప్రకటన
- గంటల్లోనే రెండు సార్లు స్థల పరిశీలన
- తెలుగుతల్లి విగ్రహం ఉన్నచోట రాజీవ్ గాంధీ విగ్రహమే పెడ్తామని మంకుపట్టు
- రాజీవ్ విగ్రహంపై చెయ్యేస్తే చెప్పు తెగుతదంటూ హోదా మరిచి వ్యాఖ్యలు

హైదరాబాద్, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ): సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తామన్న ప్రకటనపై విమర్శలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం నష్ట నివారణ చర్యలు ప్రారంభించింది. ఉమ్మడి రాష్ట్ర సచివాలయంలో తెలుగుతల్లి > 6వ పేజీలో

అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ తదితరులు

సీఎంపై బీఆర్ఎస్ ఫిర్యాదు

రేవంత్ అనుచిత వ్యాఖ్యలపై పంజాగుట్ట పోలీసులకు కంప్లెయింట్

చీప్‌మినిస్టర్ గుర్తుపెట్టుకో!.. సెక్రటేరియట్ పరిసరాల్లో చెత్తను తొలగిస్తం

మానసిక అనారోగ్యం నుంచి రేవంత్‌రెడ్డి త్వరగా కోలుకోవాలి: కేటీఆర్

పిల్లలముందా వికృత మాటలు?.. రాష్ట్రం పరువుతీస్తున్న సీఎం: దేశపతి

ముఖ్యమంత్రి నోటిని ఫినాయిల్‌తో కడగాలి.. విరుచుకుపడిన నెటిజన్లు > 6

రుణ భంగం.. రణ రంగం

రైతన్నల నిరసనలు.. అధికారుల నిలదీతలతో దద్దరిల్లిన తెలంగాణ

కరీంనగర్ జిల్లా చిగురుమామిడిలో..

ఒకవైపు రుణమాఫీ సంపూర్ణమన్న ముఖ్యమంత్రి మాటలు.. మరోవైపు ఇంకా ఉన్నదన్న మంత్రుల వ్యాఖ్యలు.. ఆ రెండింటి మధ్య బ్యాంకుల దగ్గర బారులు.. మాఫీ కాకపోవడంపై కడుపుమండి రోడ్డెక్కిన రైతులు! నాలుగురోజులుగా రాష్ట్రం రైతు ఆందోళనలతో అట్టుడుకుతున్నది. కొర్రలు పెట్టి, కోతలు విధించి మాఫీపై సర్కారు ధోకా చేసిందంటూ మంగళవారం కూడా అన్ని జిల్లాల్లో రైతులు ఆందోళనకు దిగారు. వ్యవసాయ కార్యాలయాల వద్ద బైఠాయించారు. తమకు జరిగిన అన్యాయంపై అధికారులను నిలదీశారు. బ్యాంకులకు తాళం వేసి సర్కారు మాఫీ డ్రామాపై నిప్పులుకక్కారు. పలుజిల్లాల్లో కర్షకుల నిరసన గొంతుకను నొక్కేందుకు పోలీసులు ప్రయత్నించారు. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలో ఆందోళనకు దిగిన రైతులను పోలీసులు చెదరగొట్టారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడిలో రాస్తారోకో చేస్తున్న రైతులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు.

ఉత్తమన్నా.. నువ్వన్నా మాట్లాడు!

రైతు రుణమాఫీపై ప్రెస్‌మీట్ > 5

పెట్టాలంటూ ముఖ్యమంత్రి వేడుకోలు

వ్యవసాయ మంత్రి తుమ్మల నిరాకరణ

పదే పదే కోరడంతో ఒప్పుకున్న ఉత్తమ్

రైతులకు చేరింది 7,500 కోట్లే: భట్టి

రుణమాఫీ కింద బ్యాంకులకు 18 వేల కోట్లు ఇచ్చాం

వారం ఆలస్యమైనా ఫలితం ఉండదు: డిప్యూటీ సీఎం

సాయంత్రానికి మాటమార్పు.. 17వేల కోట్లని వివరణ

హైదరాబాద్, ఆగస్టు 20(నమస్తే తెలంగాణ): రుణమాఫీ కింద ప్రభుత్వం బ్యాంకులకు రూ.18 వేల కోట్లు అందజేస్తే, రైతులకు ఇప్పటివరకు రూ.7,500 కోట్లు మాత్రమే చేరాయని డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రుణాల మాఫీలో వారం ఆలస్యమైనా ఫలితం ఉండబోదని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఉదయం పత్రికా ప్రకటన విడుదల చేశారు. అయితే, ఆ పత్రికా ప్రకటన తప్పు అంటూ ఆయన పీఆర్వో సాయంత్రం మ రో ప్రకటన జారీ చేశారు. ప్రభుత్వం బ్యాంకులకు రూ.18 వేల కోట్లు జమ చేస్తే.. తిరిగి రైతులకు కొత్త రుణాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నాయనేది భట్టి విక్రమార్క ఉద్దేశం అంటూ ఆయన పీఆర్వో వివరణ ఇచ్చారు. సీజన్ ప్రారంభమైనప్పటికీ17, 300 కోట్లు మాత్రమే రుణాలు ఇవ్వడం సరైంది కాదని భట్టి అన్నారని పేర్కొన్నారు. రైతులకు రుణాలు > 5వ పేజీలో

22న బీఆర్ఎస్ ధర్నాలు > 3

'స్వచ్ఛ బయో'పై ఈడీకి ఫిర్యాదు

- స్వయంగా ఢిల్లీ ఆఫీసుకు వెళ్లిన క్రిశాంక్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన సోదరుడి మధ్య డీల్‌పై విచారణ జరుపాలని అభ్యర్థన
- ఫిర్యాదు స్వీకరించిన ఈడీ అధికారులు

హైదరాబాద్, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వం, స్వచ్ఛ్ బయో కంపెనీ మధ్య జరిగిన అవగాహన ఒప్పందంపై వెంటనే విచారణ జరిపించాలని బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ మంగళవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి ఫిర్యాదు చేశారు. ఢిల్లీలోని దర్యాప్తు సంస్థ కార్యాలయానికి వెళ్లి ఈడీ డైరెక్టర్‌కు వినతిపత్రం అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన తమ్ముడు ఎనుముల జగదీశ్ రెడ్డితో అమెరికా పర్యటన సందర్భంగా జరిగిన ఒప్పందంపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతూ ఆధారాలు కూడా సమర్పించినట్టు తెలిపారు. అధికారులు తన ఫిర్యాదును స్వీకరించి ఇచ్చిన అక్నాలెడ్జ్‌మెంట్‌ను మీడియాకు చూపించారు. క్రిశాంక్ లేఖ పూర్తి సారాంశం ఇలా ఉంది.. '2024 ఆగస్టు 6న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం > 10వ పేజీలో

నల్లా కనెక్షన్లకు 30వేలు లంచం

ఏసీబీకి పట్టుబడిన జలమండలి మేనేజర్ స్ఫూర్తిరెడ్డి > 10

కోల్‌కతా ఘటనపై సుప్రీం ప్రశ్నల వర్షం

ఎఫ్ఐఆర్ జాప్యంపై సీరియస్

వైద్య సిబ్బంది భద్రతపై టాస్క్‌ఫోర్స్

డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డికి చోటు > 7

హైడ్రా హద్దు ఎందాక?

బఫర్ వరకు మాత్రమేనని జీవోలో స్పష్టీకరణ.. ఓఆర్ఆర్‌కు అవతల హైడ్రా చర్యలపై మొదలైన చర్చ

బఫర్‌కు 15 కి.మీ వెలుపలా కూల్చివేతలు.. స్వచ్ఛందంగా ప్రజల నుంచి ఫిర్యాదులు: కమిషనర్

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ విపత్తుల స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ సంస్థ (హైడ్రా) పరిధి ఎంతవరకు? అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలపై ఉక్కుపాదం మోపడంలో దూకుడు ప్రదర్శిస్తున్న హైడ్రా పరిధి, దాని అధికారాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. హైడ్రా రూపకల్పనకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొన్న పరిధి.. జరుగుతున్న పరిణామాలు కొంత గందరగోళం కలిగిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి తన విజన్‌ను వివరిస్తూ.. నగరం చుట్టూ ఉన్న ఓఆర్ఆర్ వరకు అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) వరకు సెమీ అర్బన్ తెలంగాణ, ఆ వెలుపల గ్రామీణ తెలంగాణగా అభివర్ణించారు. అర్బన్ తెలంగాణలో ప్రభుత్వ భూములు, చెరువుల పరిరక్షణకు హైడ్రాను ఏర్పాటుచేశారు. హైడ్రా పరిధి, అధికారాలు, విధులను ఖరారుచేస్తూ గత నెల 19న రాష్ట్ర ప్రభుత్వం జీవో 99 జారీచేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పూర్తి పరిధి, ఓఆర్ఆర్ వరకు ఉన్న పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల వరకు హైడ్రా > 6వ పేజీలో

'ఆమ్రపాలి' కుదింపు!

మూసీ, హెచ్ఎండీఏ నుంచి తొలగింపు

జీహెచ్ఎంసీ కమిషనర్‌గా పూర్తి బాధ్యత

సీనియర్ ఐఏఎస్‌లకు ఇవ్వాల్సిన > 10

పోస్టును అప్పగించడంపైనా వివాదం

'డీఎస్సీ'పై సర్కారు ఆరా!

ప్రశ్నలు పునరావృతం కావడంపై విచారణ

బాధ్యులెవరో తేలితే చర్యలు తీసుకునే చాన్స్

ప్రాథమిక కీపై 28 వేలకు పైగా అభ్యంతరాలు

'పేపర్ లీక్' ప్రశ్నే ఉత్పన్నంకాదన్న విద్యాశాఖ

హైదరాబాద్, ఆగస్టు 20 (నమస్తే తెలంగాణ): డీఎస్సీ పరీక్షల్లో ఒకరోజు వచ్చిన ప్రశ్నలు మరోరోజు రావడం.. ఇలా 19 ప్రశ్నలు పునరావృతం కావడంపై సర్కారు ఆరా తీసింది. ఈ అంశంపై 'నమస్తే తెలంగాణ'లో మంగళవారం 'డీఎస్సీ పేపర్ లీక్' అన్న శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనిపై ప్రభుత్వ పెద్దలు సహా విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఆరా తీశారు. ప్రశ్నలు పునరావృతం కావడంపై పాఠశాల విద్యాశాఖ పరిశీలిస్తున్నది. ఈ తప్పిదం ఎలా జరిగింది అని, ఇందుకు బాధ్యులెవరు? అన్న కోణంలో విచారణ జరుపుతున్నది. ఈ విచారణ అనంతరం బాధ్యులైన వారిపై చర్యలు > 3వ పేజీలో

సీతక్క అనుచరుడి ఇసుక దందా

డబ్బులు తీసుకొని ఇసుక లోడింగ్ చేయలేదని

లారీ డ్రైవర్ల వాగ్వాదం.. సోషల్ మీడియాలో వీడియో వైరల్

సీతక్క, కాంగ్రెస్‌తో నాకు సంబంధం లేదు: శ్రీనివాస్‌రెడ్డి

కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డిని నిలదీస్తున్న లారీ డ్రైవర్లు

ములుగు, ఆగస్టు 20 (నమస్తేతెలంగాణ): మంత్రి సీతక్క అనుచరుడు ఇసుక రీచ్‌ల వద్ద హల్‌చల్ చేస్తున్న ఓ వీడియో వైరల్ అయింది. డబ్బులు తీసుకొని ఇసుక లోడింగ్ చేయకపోవడంతో లారీ డ్రైవర్లు అతడిని నిలదీశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి.. ఇసుక రీచ్‌ల వద్ద ఇసుక లోడింగ్ చేస్తానంటూ డబ్బులు తీసుకొని చేయకపోవడంతో లారీ డ్రైవర్లు తిరగబడ్డారు. పది రోజుల క్రితం ములుగు జిల్లా వెంకటాపురం(నూగూరు) మండలంలోని వీరభద్రాపురం వద్ద ఈ ఘటన చోటుచేసుకున్నది. ఓ లారీ డ్రైవర్ వీడియో తీసి పోస్టు > 10వ పేజీలో

ముంచెత్తిన వాన స్తంభించిన రవాణా

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జడివాన బీభత్సం

సగటున 12 సెం.మీ వాన.. పొంగిన నాలాలు

భారీగా ట్రాఫిక్ జామ్.. వాహనదారుల ఇక్కట్లు

పలు జిల్లాల్లో కుంభవృష్టి.. స్తంభించిన జనజీవనం

24 వరకు ఇదే తరహా వానలు: వాతావరణశాఖ > 10

హైదరాబాద్‌లో ట్రాఫిక్ జామ్

కాంగ్రెస్‌లో గొల్లకురుమ భేరి

- ప్రభుత్వంలో తగిన ప్రాధాన్యం లేదంటూ ఆగ్రహం
- అంజన్‌కుమార్‌యాదవ్ నేతృత్వంలో ప్రత్యేక భేటీ
- తమ వల్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఉద్ఘాటన
- పీసీసీ చీఫ్, మంత్రిపదవి ఇవ్వాలని డిమాండ్ > 6